క్లుప్తంగా

ఎమ్మెల్యేను కలిసిన ఆలయ చైర్మన్



గుడివాడ టౌన్: గుడ్లవల్లేరు మండలం వేమవరంలోని శ్రీ కొండాలమ్మ అమ్మవారికి సారె సమర్పించేందుకు రావలసిందిగా ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని)ను ఆలయ పాలకవర్గ చైర్మన్ శేషం గోపి కోరారు. బుధవారం స్థానిక రాజేంద్రనగర్ లోని ఆయన నివాసంలో ఈఓ కానూరి సురేష్‌తో కలిసి ఎమ్మెల్యే నానిని ఆహ్వానించారు. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని అమ్మవారికి సారె సమర్పించే సంప్రదాయం కొనసాగుతుందని అందుకు స్థానిక ఎమ్మెల్యే హాజరుకావడం సాంప్రదాయమని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ అమ్మవారి సేవలో తరించడం నా అదృష్టంగా భావిస్తున్నానని, కార్యక్రమంలో పాల్గొంటానని హామీ ఇచ్చారు.

వలంటీర్లకు అవగాహన

గుడివాడరూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం అమలు వలంటీర్ల వలనే సాధ్యమవుతుందని ఎంపీపీ గద్దే పుష్పరాణి అన్నారు. మండలంలోని రామనపూడి సచివాలయం వద్ద వలంటీర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో బుధవారం సాయంత్రం ఎంపీపీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు కార్యక్రమం వలన కలిగే ప్రయోజనాలను వలంటీర్లు వివరించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మరలి, ఎంపీడీవో వెంకటరమణ, మండల సచివాలయాల కన్వీనర్ కరీ జోసఫ్, ఎంఎల్ఓ సతీష్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా సాయం



పామర్రు: పామర్రు ఒకటవ సిగ్నెంట్‌లోని నాలుగవ వార్డు క్యాంటీన్‌తో శీలం ఏడుకొండలు ఈనెల 2వ తేదీన మృతి చెందారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం వైఎస్సార్ బీమా రూ.లక్ష మంజూరైంది. పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఆదేశాల మేరకు మట్టి ఖర్చుల నిమిత్తం మృతుని భార్య నాగలక్ష్మికి రూ.10 వేలను వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, పార్టీ సీనియర్‌నాయకుడు బొమ్మారెడ్డి అప్పిరెడ్డి, వార్డు మెంబరు పులి సురేష్‌ల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సజ్జా సుబ్రమణ్యం, సజ్జా ప్రకాశ్, సందిప్ప నాంచారయ్య, వార్డు మెంబర్లు ఆరేపల్లి శ్రీహరి, యార్లగడ్డ శ్రీను, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ సృజన్ వలంటీర్, స్థానికులు పాల్గొన్నారు.

గుర్రపుడెక్క తొలగించాలని వినతి



మహేశ్వరపురం (పెదపారుపూడి): మండలంలోని పాత లింగాపురం చానల్‌లో మహేశ్వరపురం వంతెన కింద గుర్రపుడెక్క దట్టంగా అల్లుకుపోయింది. దీంతో సాగునీరు దిగువకు కదలలేని పరిస్థితి. చానల్ కింద పెదపారుపూడి, గుర్రుందిగుంట, మహేశ్వరపురం, భూషణగుళ్ల గ్రామాల్లో సుమారు 965 ఎకరాల సాగులో ఉంది. అయితే గుర్రపు డెక్క తొలగింపు చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చివరి ఆకు మడులకు సాగునీరు అందక పోవడంతో ఆకుమడులు దెబ్బతింటున్నాయని రైతులు అంటున్నారు. డివిజన్ స్థాయి అధికారులు స్పందించి గుర్రపుడెక్క తొలగించాలని రైతులు కోరుతున్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ముదినేపల్లి రూరల్ : మండలంలోని వడాలి జెడ్పీ హైస్కూల్ నుంచి బదిలీపై వెళ్లిన ఇద్దరు ఉపాధ్యాయులను బుధవారం సత్కరించారు. ఉపాధ్యాయుడు ఎం.ఎస్.సత్యనారాయణ పెదతుమ్మిడి, ఎం. భాగ్యరాణి తాడినడ హైస్కూలు ఇటీవల బదిలీ అయ్యారు. వీరిని ప్రధానోపాధ్యాయుడు వి.ప్రభుదాస్ సీనియర్ ఉపాధ్యాయుడు నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సత్కరించారు.

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

గుడివాడ టౌన్: లయన్స్‌క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి సేవా కార్యక్రమాల్లో భాగంగా బుధవారం విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. క్లబ్ సభ్యురాలు అన్నే నవీన్ విరాళంతో స్థానిక ప్రజా గ్రంథాలయానికి చెందిన ఇద్దరు విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, లయన్స్‌క్లబ్ ప్రగతి అధ్యక్షుడు పుల్లేటికుర్తి, పూర్వ అధ్యక్షుడు ఆర్ వేణుబాబు, అన్నే రజని, మల్లంపల్లి వెంకట్రావు, వై విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'..అందరికీ రక్ష



ధ్రువీకరణపత్రం అందజేస్తున్న ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ



కొమరవోలులో ధ్రువీకరణపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



పందిరిపల్లిగూడెంలో ధ్రువీకరణపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, నాయకులు



ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఆర్డీవో పద్మావతి

- ఎమ్మెల్సీ జయమంగళ, ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, ఎమ్మెల్యే డీఎన్నార్
- నియోజకవర్గాల్లో కొనసాగుతున్న జగనన్న సురక్ష

కొమరవోలు(పామర్రు): అర్హత ఉండి ఇంకా పథకాలు అందనివారిని గుర్తించి సంక్షేమ పథకాలను అందించాలనే లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నామని పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని కొమరవోలు గ్రామ సచివాలయంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశం మేరకు అర్హులైన వారికి సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని అన్నారు. అనంతరం దరఖాస్తు చేసుకున్నవారికి ధ్రువీకరణపత్రాలను అందజేశారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు కె.నాగ మల్లేశ్వరరావు, టి శ్రీనివాసరావు, పీ రత్నకుమారి, సర్పంచ్ రత్నకుమారి, కోఆప్షన్ సభ్యులు ఎండీ హన్ముల్లా, తహసీల్దార్ వీరభద్రరెడ్డి, ఎంపీడీవో వై.రామకృష్ణ తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

పామర్రు(తోట్లవల్లూరు): తోట్లవల్లూరు మండలం రొయ్యూరు గ్రామంలో జగనన్న సురక్ష క్యాంపు బుధవారం నిర్వహించారు. ఈ శిబిరంలో దరఖాస్తు చేసుకున్న వారికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. మండల జెడ్పీటీసీ సభ్యుడు కొర్ని రామ్మోహనరెడ్డి, మండల పరిషత్ అధ్యక్షురాలు ఈడ్పుగంటి రాజకుమారి, మండల సచివాలయ కన్వీనర్ నడకుదురు రాజేంద్ర పాల్గొన్నారు. సర్టిఫికెట్లను అందజేశారు. ఈకార్యక్రమంలో కృష్ణాజిల్లా పంచాయతీ రాజ్ విభాగ అధ్యక్షుడు మోర్ల రామచంద్రరావు, పార్టీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, నాయకులు దేవరపల్లి చంద్రశేఖర్, నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ వల్లభాపురపు రత్నాకర్, సర్పంచ్ ప్రభుదాస్, యువజన విభాగం నాయకులు మోర్ల పూర్ణ ప్రసాద్, ఎంపీడీవో స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

అవుటపల్లి(మొవ్వ): జగనన్న సురక్షతో ఎంతో మంది పేదలకు న్యాయం జరుగుతుందని, అర్హత ఉండి పథకాలు పొందలేని వారికి ఇది మంచి సదవకాశమని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. మొవ్వ మండలం అవుటపల్లి గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా 139 మందికి వివిధ ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గాదిపాటి భాగ్యలక్ష్మి, సర్పంచ్ ఏనుగు జ్యోతిలక్ష్మి, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీవో జి. సుధాప్రవీణ్, సచివాలయాల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, నాయకులు ఏనుగు మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో పారదర్శక పాలన

కైకలూరు: గ్రామాల్లో పారదర్శక పాలన జరుగుతోందని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో ప్రతిష్టాత్మకంగా జరుగుతోన్న జగనన్న సురక్ష కార్యక్రమం పందిరిపల్లిగూడెం గ్రామ సచివాలయంలో బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు 11 రకాల వివిధ ధ్రువపత్రాలు ప్రజలకు అందించారు. పూర్వం కుల, ఆదాయ ధ్రువపత్రాల కోసం మండల కేంద్రాలకు తిరిగే వారన్నారు. నేడు ఇంటి గడప వద్దకే వచ్చి పత్రాలను అందిస్తున్నారని చెప్పారు. ప్రజలకు ఇంతటి మంచి పనులు చేయిస్తున్న ముఖ్యమంత్రిని మరో పర్యాయం ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. అనంతరం సచివాలయం వద్ద మొక్క నాటారు. ఎంపీపీ అడివి కృష్ణ, సర్పంచ్ బలే వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యుడు బలే నరేష్, గుమ్మళ్లపాడు ఉపసర్పంచ్ కొయ్య గంగయ్య, బలే సముద్రుడు, బలే నాగరాజు, నయ్య పరాజు గుర్రాజు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

మండవల్లి: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అందరికీ సమన్యాయం జరుగుతోందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. మండవల్లి మండలం గన్నవరం గ్రామ సచివాలయం వద్ద బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. తొలుతగా గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.5 లక్షలతో నిర్మించిన డ్రైనును డీఎన్నార్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు ధ్రువపత్రాలు అందజేశారు. జెడ్పీటీసీ మంగం విజయనిర్మల, సర్పంచ్ గుడివాడ శ్రీదేవి, ఉపసర్పంచ్ కట్టగుంట ఆంజనేయులు, గుడివాడ తమ్మిస్వామి, తహసీల్దార్ కె.రాజకుమార్, ఎంపీడీఓ టీకే వెంకటరమణ, మండల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లి రూరల్ : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్ పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. మండలంలోని కోడూరులో జగనన్న సురక్ష కార్యక్రమం గ్రామసభ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురికి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, కోడూరు, చినపాలపర్రు సర్పంచులు అడుసుమల్లి కృష్ణకుమారి, మొవ్వ జయలక్ష్మి, ఉపసర్పంచ్ వల్లభనేని శేషుబాబు, ఎంపీడీఓ పి.మల్లేశ్వరి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మొట్టు ఏసుబాబు, నాయకులు సజ్జ నాని, గంటా కోటేశ్వరరావు, బండి చినబాబు, మరియ దాసు, రాజేష్, సొల్లి సాయిబాబు, సుబ్రహ్మణ్యం, తాతినేని బాబీ, వెంకట్రావు, రామ్మలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు(గుడివాడరూరల్): ప్రజలకు అవసరమైన పౌర సేవలను ప్రజలకు నేరుగా ఇంటికే వెళ్లి అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని ఎంపీడీవో దారపు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కౌతవరం సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 126 మందికి ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన్, మండల విస్తరణాధికారి వి.విల్సన్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ కనకదుర్గ, పీఎసీఎస్ అధ్యక్షుడు వడ్లమూడి చిన్ని, పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరరావు, సచివాలయ ఉద్యోగులు, గ్రామ వలంటీర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: పట్టణ పరిధిలోని 4వ వార్డు, 21వ వార్డు మండపాడు సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం కొనసాగింది. ఆర్డీఓ పి.పద్మావతి, మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ ఆధ్వర్యంలో 220 మందికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎంపీ నారాయణరెడ్డి, కృష్ణమోహన్, కొలుసు నరేంద్ర, గుమ్మడి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. 4వ వార్డు సచివాలయంలో 257 మందికి పత్రాలు అందజేశారు. అసిస్టెంట్ కమిషనర్ టీవీ రంగారావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వై.రాంబాబు, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి రామలింగేశ్వరరావు మల్లేశ్వరరావు, ఆర్వ నాగబాబు, మూడెడ్ల ఉమ, తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ మండలం పెద లింగాల గ్రామంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. మండల ప్రత్యేక అధికారి ఆర్. వెంకట్రావు, తహసీల్దార్ వి.భవానీరాయణ, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ కేవీ కోటేశ్వరరావు, ఎంపీపీ పెయ్యల ఆదాం, సర్పంచ్ కలపాల సుధారాణి, ఈఓపీఆర్డీ జి.శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు. 168 మందికి ధ్రువీకరణపత్రాలు అందజేశారు.

జనం మెచ్చిన నేత వైఎస్ జగన్

- ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్
- కాజ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం



ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్

కాజ(మొవ్వ): ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ.. అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ.. జనం మెచ్చిన నాయకుడుగా రాష్ట్ర చరిత్రలో సీఎం జగన్‌మోహన్ రెడ్డి నిలిచిపోయారని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం మొవ్వ మండలం కాజ గ్రామంలోని సచివాలయం–1 పరిధిలో ఎమ్మెల్యే పర్యటించారు. గడప గడపకూ వెళ్లి జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, అమలు చేస్తున్న అభివృద్ధిని వివరించారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి చేకూరిన లబ్ధిని వివరించారు. వలంటీర్లు, అధికారులు పార్టీ శ్రేణులతో ఇంటింటికి వెళ్ళి ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులకు సూచనలిస్తూ ముందుకు సాగారు. జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, ఎంపీపీ కొండేటి ఇందిర, గ్రామ సర్పంచ్ కొడాలి భవాని, ఎంపీటీసీ పేకేటి వెంకట లక్ష్మి, ఉపసర్పంచ్ మండ శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయులు, ఎంపీడీవో జి.సుధాప్రవీణ్, సచివాలయాల మండల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్ జోగి రామచంద్రరావు, మర్రిరెడ్డి బాల్రెడ్డి, నాయకులు పేకేటి సీతారామిరెడ్డి, వేల్పూరి వెంకయ్య, కొడాలి నాగరాజు, రాయవరపు రాజేష్, పంచాయతీ పాలక మండలి సభ్యులు, పలు శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ రైతు అవార్డుల స్వీకరణ

గుడివాడరూరల్: గుడ్లవల్లేరు మండలం చంద్రాల గ్రామానికి చెందిన రైతు కామినేని ప్రభుగాంధార్ ఉత్తమ రైతు అవార్డుకు ఎంపికయ్యారు. బుధవారం రాత్రి విజయవాడలో మంత్రి జోగి రమేష్, ఎంపీఎస్ నాగిరెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. గంగాధర్‌కు చైర్మన్ దుగ్గిరాల శేషుబాబు అభినందించారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డును తనకు ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.

సుబ్బారావుకు ఉత్తమ రైతు పురస్కారం

ముదినేపల్లి రూరల్ : మండలంలోని గురజకు చెందిన పుట్టి సుబ్బారావు ఉత్తమరైతు పురస్కారం అందుకున్నారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్, నాగిరెడ్డి నుంచి రూ.10 వేలు నగదు, ప్రశంసాపత్రాన్ని సుబ్బారావు అందుకున్నారు. సుబ్బారావుని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ నేతలు మొట్టు ఏసుబాబు, బొర్రా శేషుబాబు, పేర్ని ప్రద్యు అభినందించారు.

ఉత్తమ రైతు అవార్డు అందుకున్న పేకేటి

మొవ్వ: కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్ ఆధ్వర్యంలో విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో బుధవారం నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకల్లో మొవ్వ మండలం కాజ గ్రామానికి చెందిన రైతు పేకేటి సీతారామి రెడ్డి ఉత్తమ రైతు అవార్డు అందుకున్నారు. పంట సాగులో ఆధునిక పద్ధతులు పాటించి, తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించినందుకు గాను ఈ అవార్డు అందుకున్నారు. ప్రశంసా పత్రం, రూ.10 వేల ప్రోత్సాహక నగదు, జ్ఞాపికను అందజేశారు. గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, కేడీసీసీబీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, ఏపీ అగ్రికల్చర్ మిషన్ వైస్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, ఎమ్మెల్యేలు కైలే అనిల్‌కుమార్, రక్షణ నిధి, తదితరులు అవార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో డీఏపీ

పామర్రు: డీఏపీ ఎరువు అందుబాటులో ఉందని, రైతులు వినియోగించుకోవాలని పామర్రు ఏవో శివనాగమణి అన్నారు. స్థానిక రైతు భరోసా కేంద్రం–3 వద్ద రైతులకు డీఏపీ ఎరువులను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కియోస్క్ మిషన్ ద్వారా ఆర్డర్లుగా బుక్ చేసుకున్న వారికి ఎరువుల వచ్చాయని అన్నారు. ప్రస్తుతం 20 టన్నుల డీఏపీ అందుబాటులో ఉందని తెలిపారు. ఎరువులను అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌లో నిర్ధారిత నిర్ధారణ పరీక్షలు జరిగిన తర్వాత రైతులకు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహకారమండలి చైర్మన్ ఆరుమళ్ల శివనాగిరెడ్డి, వీఏఏ కిరణ్, రైతులు మోర వెంకటరెడ్డి, అజయ్, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలి



అయ్యంకి(మొవ్వ): మండలంలోని అయ్యంకి గ్రామంలో బుధవారం పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో వెద సాగుచేసిన వరి పొలాలను పరిశీలించారు. ఎరువులు, కలుపు యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మచిలీపట్నం జిల్లా వనరుల కేంద్రం ట్రెయినింగ్ ఏడీ ఆర్‌బీకేల జ్యోతి రమణి, ఉయ్యూరు చెరుకు పరిశోధనా కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డి. సుధారాణి పాల్గొన్నారు. రైతులు భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను వాడాలన్నారు. నత్రజని ఎరువులను విత్తనాలు వెద జల్లిన 15 రోజుల తరువాత మొదటి దఫా, పిలకలు వేసే సమయంలో 2వ దఫా, చిరుపొట్ట దశలో 3వ దఫా వాడాలని సూచించారు. భాస్వరాన్ని మొదటి దఫా ఎరువుతో, పొటాషియంను వెదజల్లిన 15 రోజులకు, చిరుపొట్ట దశలో రెండు దఫాలు వాడాలని సూచించారు. వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ సంచాలకులు కే శ్యామల మాట్లాడుతూ అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ఐసీఎం సీజనకు కావలసిన ఎరువులు అందుబాటులో ఉంచామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మచిలీపట్నం సహాయ సంచాలకులు కే శ్రీనివాసరావు, ఏవో కే శివప్రసాద్, అయ్యంకి వీఏఏ రాజేష్, రైతులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం



ముదినేపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న నేతలు

ముదినేపల్లి రూరల్ : మచిలీపట్నంలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని మాలమహానాడు నేతలు డిమాండ్ చేశారు. ముదినేపల్లి బస్టాండ్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బుధవారం క్షీరాభిషేకం చేశారు. మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు భూపతి రవీంద్ర మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాలపై తరచూ దాడులు జరుగుతున్నాయని, వీటిని అరికట్టేందుకు పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. మాలమహానాడు వర్గీయులు పాగోలు విజయసాగర్, దళిత నేతలు నిమ్మగడ్డ భిక్షాలు, పుట్టి గూడూరు, దుబా విజయ్, కారే గోపాల్, అరుగుల సుబ్బారావు, సామనపూడి సుధాకర్, నిరీక్షణరావు, అనిల్, జోజిబాబు, సునీల్, కందర్ల రాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కాంట్రాక్టు అధ్యాపకుల వినతి



ఎమ్మెల్యే కొడాలి నానికి వినతిపత్రం అందజేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు

గుడివాడరూరల్: సాంకేతిక కారణాలతో క్రమబద్ధీకరణ కాకుండా నిలిచిపోతున్న కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని కాంట్రాక్టు అధ్యాపకులు మాజీమంత్రి, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని)కి విన్నవించారు. స్థానిక రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే నాని స్వగృహంలో బుధవారం కాంట్రాక్టు అధ్యాపకులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ అధ్యాపకుల అసోసియేషన్ జిల్లా చైర్మన్ కావూరి యోగానిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో అధ్యాపకులు తమ సమస్యలను ఎమ్మెల్యే నానికి ఏకరువు పెట్టారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణలో భాగంగా 2014 జూన్ 2 కటాఫ్ తేదీ పెట్టడంతో 1532 మంది అధ్యాపకులు రెగ్యులర్ కాకుండా మిగిలిపోతున్నారని వివరించారు. నిబంధనల ప్రకారం రిజర్వేషన్లతో నియమించబడ్డ తమ కష్టాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించేలా చూడాలని కోరారు. సమస్యలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే కొడాలి నాని హామీ ఇచ్చారు. దీంతో ఎమ్మెల్యే నానికి కాంట్రాక్టు అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంట్రాక్టు అధ్యాపకుల అసోసియేషన్ కోశాధికారి వి.సుబ్రహ్మణ్యం, సభ్యులు గుత్తుల గోవింద్, ఆర్.రాజ్యలక్ష్మి, బి.గోవిందరాజు, పి.సూర్యకుమారి, ఈ.సిందూర, యు.శ్రీనివాసరావు, పి.లలితజ్యోతి, కాంట్రాక్ట్ అధ్యాపకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే



వెలంపేటలో సీసీరోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, నాయకులు

కైకలూరు: రాష్ట్రంలో అభివృద్ధికి మారుపేరుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలుస్తున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. కైకలూరు వెలంపేటలో రూ.18.50 లక్షలతో నిర్మించిన పలు సీసీ రోడ్లను బుధవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, సర్పంచ్ డాలు మేరీ నవరత్న కుమారి, వైస్ ఎంపీపీ మహమ్మద్ జుబేర్, ఎంపీటీసీ సభ్యులు మూడెడ్ల శశికళ, వార్డు సభ్యులు గాలి బేబాబు, తోట మహేష్, నాయకులు మూడెడ్ల గోరి నాయుడు, సాన శ్రీను పాల్గొన్నారు.

ఆక్రమణలు వెంటనే తొలగించండి

అధికారులకు ఆర్డీవో పద్మావతి ఆదేశం



స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ, ఇతర అధికారులు

గుడివాడ టౌన్: ప్రజలకు ఇబ్బంది కలిగించే ఆక్రమణలు వెంటనే తొలగించాలని ఆర్డీఓ పి.పద్మావతి ఆదేశించారు. మండపాడులో స్థానికుల ఫిర్యాదు మేరకు రోడ్డును ఆక్రమించిన ప్రాంతాన్ని ఆమె బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల రహదారిని మూసివెయ్యడంతో పాటు ఇష్టారాజ్యంగా ఇళ్ల నిర్మాణం చేపట్టడం చట్టరీత్యా నేరమన్నారు. డ్రైనేజీ మూసివేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ అధికారులు, ప్లానింగ్ కార్యదర్శి సంయుక్తంగా ఆక్రమణలపై వారం రోజుల లోపు తొలగింపుకార్యక్రమం చేపట్టాలన్నారు. తొలగింపును అడ్డుకునే వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. అధికారులకు సూచించారు. ఈ ప్రాంతం వారు తాము ముడుగునీరు ప్రవహించక ఇబ్బంది పడుతుంటే ఒక వ్యక్తి స్వార్థం కొరకు చూస్తూ ఊరుకోవడం సరికాదని వెంటనే చర్యలు ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి. మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

చింతలూరికి రావూరి సాహితీ పురస్కారం



చింతలూరిని సత్కరిస్తున్న తెలుగు వికాస సమితి సభ్యులు

గుడివాడ టౌన్: జ్ఞానపీఠ్ వార్డు గ్రహీత రావూరి భరద్వాజ్ సాహితీ పురస్కారాన్ని సాహితీవేత్త చింతలూరి సత్యనారాయణకు బుధవారం అందజేశారు. స్థానిక పాల గురుకాలం ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో తెలుగు వికాస సమితి ఆధ్వర్యంలో ఈ పురస్కారాన్ని అందజేశారు. రావూరి 95వ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించామని, ఆయన సాహిత్యాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌బీ ప్రసాదు, మాజీ ఎంఈఓ భవిరి శంకరనాథ్, ఏ.నాగాచారి, డి.ప్రసాదు, ప్రభాకర్, వెంకట్రావు, వి. వరలక్ష్మి, టి.ప్రవల్లిక తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తత అవసరం

నేడు జూనోసిస్ డే



వరప్రసాద్, ఏడీఏ, మండవల్లి

మండవల్లి: జంతువుల నుంచి మనుషులకు వ్యాపించే వ్యాధుల సంక్రమించకుండా నివారణ టీకా ప్రయోగించి విజయవంతమైన రోజు జూలై 6. ప్రపంచ జునోసిస్ డే. పశువుల నుంచి మనుష్యులకు, మనుషుల నుంచి పశువులకు సంక్రమించే వ్యాధులను జూనోటిక్ వ్యాధులు అంటారని మండవల్లి పశువైద్యశాల ఏడీఏ వరప్రసాద్ పేర్కొన్నారు. 1885వ సంవత్సరం జూలై 6న లూయిస్ పాశ్చర్ అనే శాస్త్రవేత్త మొదటి సారిగా పిచ్చికుక్క కాటుకు గురైన బాలుడికి వ్యాధి సోకకుండా వ్యాధి నిరోధక టీకా విజయవంతంగా ఇచ్చినందున జూలై 6న ప్రపంచ జూనోసిస్ దినోత్సవంగా పరిగణిస్తారని తెలిపారు.

పిచ్చికుక్క వ్యాధి (రేబిస్)..

ఈ వ్యాధి రాబ్డో జాతి వైరస్ వల్ల వస్తుంది. వ్యాధి సోకిన కుక్కలు మనుషులను, పశువులను కరవడం వల్ల ఈ వ్యాధి వైరస్ శరీరంలోకి ప్రవేశించి వ్యాధి కలుగజేస్తుంది. ఈ వ్యాధికి చికిత్స లేదు. పెంపుడు కుక్కలకు క్రమం తప్పకుండా టీకాలు వేయించడం ద్వారా, ఊర కుక్కలను నిర్మూలించడం వల్ల వ్యాధి రాకుండా అరికట్టవచ్చు. కుక్క కరిచిన గాయాలను ప్రథమ చికిత్సగా సబ్బు నీటితో శుభ్రంగా కడగాలి. కుక్క కరిచిన వెంటనే వైద్యులను సంప్రదించి, వారి సూచనల ప్రకారం టీకాలు తీసుకోవాలి.

మెదడు వాపు వ్యాధి..

ఈ వ్యాధి వైరస్ దోమ కాటు ద్వారా వ్యాప్తి చెందుతుందని ఏడీఏ వరప్రసాద్ తెలిపారు. ఈ వైరస్ గల పందులను, కొంగలను దోమలు కుట్టినప్పుడు వాటి రక్తంతో పాటు వైరస్ దోమలోకి ప్రవేశించి తిరిగి ఆ దోమలు మనుషులను కుడితే మనుషులకు ఈ వ్యాధి సోకుతుంది. ఈ వ్యాధికి చికిత్స లేదు. రక్షిత ద్వారా ఈ వ్యాధిని నిర్మూలించవచ్చు. పందులను, మనుషులకు దూరంగా ఉంచడం, దోమలను నిర్మూలించడం ద్వారా ఈ వ్యాధిని అరికట్టవచ్చు.

నేడు జంతువులకు వ్యాధి నిరోధక టీకాలు

గుడివాడ టౌన్: ప్రపంచ జునోసిస్ డే సందర్భంగా గురువారం రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా అందజేస్తున్నట్లు జిల్లా పశువైద్యశాఖాధికారి డాక్టర్ ఎంఎస్ఏ జవకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు స్థానిక మెయిన్ రోడ్‌లోని వెటర్నరీ పాలి క్లినిక్ (పశువుల ఆసుపత్రి)లో ఈ టీకాలు ఉచితంగా అందజేస్తారన్నారు. పెంపుడు జంతువులు అన్నింటికీ ఈ టీకాలు వేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని జంతు ప్రియులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.